రాగం : తిలంగ్ (హిం)
తాళం : ఆది (క)
కహరువా (హిం)

రచన : డా॥ బాలాంత్రపు రజనీకాంతరావు
సంగీతం : డా॥ బాలాంత్రపు రజనీకాంతరావు
గానం : బృందగానం

# 4. స్వతంత్ర భారత జననీ

ప॥ స్వతంత్ర భారత జననీ నీకిదె నిశాంత నవ నీరాజనము ॥2॥

అశేష పూజా శిరీషములతో అగణిత నరనారీజనము ॥2॥

॥స్వతంత్ర॥ 1

చ॥1 వదలెను చిర దాస్య శృంఖలమ్ములు

చెదరెను దైన్య తమః పటలమ్ములు ॥2॥

ఆసేతు హిమ నగమ్మొక పొంగై

అలముకొన్న దానంద తరంగము ॥2॥ ॥స్వతంత్ర॥

॥అశేష॥ 1

చ॥2 త్యాగమూర్తియౌ మహాత్ముడొసగిన

శాంత్యహింసలే సదాశయములుగ ॥2॥

సకల వసుంధర నేకము సేయగ

అకలంకులపై ప్రతినలు సేతుము ॥2॥ ॥స్వతంత్ర॥

॥అశేష॥ 2

స్వతంత్ర భారతజనని నీకిదె నిశాంత నవ నీరాజనము

నిశాంత నవ నీరాజనము

నిశాంత నవ నీరాజనము